ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి కృషి : మంత్రి సీతక్క

రోడ్డు పనులు ప్రారంభిస్తున్న మంత్రి సీతక్క

బయ్యారం మార్చి 20 : మారుమూల ఏజెన్సీ గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. మండలంలోని లక్ష్మీనర్సింహా పురం, కోడి పుంజుల తండా, కోటగడ్డ, మోట్లతిమ్మపురం గ్రామాల్లో రూ.11.52కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కోరం కనకయ్య, కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్‌తో కలిసి గురువారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గిరిజన గ్రామాల ప్రజల సౌకర్యం కోసం అంతర్గత రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం బయ్యారం పెద్దచెరువును సందర్శించిన మంత్రి సీతక్క పాకల చెరువుకు వచ్చే దేవాదుల ఎత్తిపోతల నీటిని బయ్యారం, గంగారం సరిహద్దులోని పందిపంపుల వాగు ద్వారా పెద్దచెరువుకు అందించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్‌డీవో కృష్ణవేణి, తహసీల్దార్ విజయ, ఎంపీడీవో విజయలక్ష్మి, ఇరిగేషన్ డీఈ కృష్ణ, సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయంలో మంజూరైన పనులకు ప్రారంభోత్సవం

బీఆర్ఎస్ హయంలో మంజూరైన రూ.6.72 కోట్ల అభివృద్ధి పనులు పూర్తి కావడంతో మంత్రి సీతక్క వాటిని ప్రారంభించారు . మోట్లతిమ్మాపురం గ్రామానికి వెళ్లే రహదారిలోని వట్టివాగుపై వంతెన నిర్మాణం కోసం రూ.2 కోట్లు, అలాగే బయ్యారం నుంచి కోటగడ్డకు వరకు బీటీ రోడ్డు కోసం రూ.4.72 కోట్లను బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసింది. వాటి పనులు పూర్తికాగా, మంత్రి సీతక్క ప్రారంభించారు. అలాగే, గ్రామాల్లో పర్యటిస్తున్న మంత్రిని పలువురు ప్రజలు కలిసి రుణమాఫీ, పింఛన్ల పెంపు, ఇందిరమ్మ ఇండ్లు, ఆరు గ్యారెంటీలు ఇంకా అందడం లేదని విన్నవించారు. పంచాయతీల్లో సమస్యలు పరిష్కరించాలని సెక్రటరీల సంఘం నాయకులు వినతిపత్రం అందించారు.

కల్యాణలక్ష్మి చెక్కులు అందజేత

కొత్తగూడ : కొత్తగూడ, గంగారం మండలాల లబ్ధిదారుకలు మంజూరైన రూ.1.08 కోట్ల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను కొత్తగూడ రైతు వేదికలో మంత్రి సీతక్క పంపిణీ చేశారు. అనంతరం గాంధీనగరకు గురుకుల పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. అలాగే, మండల కేంద్రంలో కామ్రేడ్ కుంజ రాము జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. పలు సమస్యలపై మంత్రికి న్యూడెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కార్యదర్శి శ్రీశైలం వినతిపత్రం అందజేశారు. కాగా, కోనాపురం గ్రామానికి చెందిన కడారి రజిత– వెంకట్‌రెడ్డి దంపతుల కుమార్తె కడారి సుప్రియ ఇటీవల సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికై గూడూరు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తుండగా మంత్రి సీతక్క ఆమెను శాలువాతో సన్మానించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

దంతాలపల్లి, మార్చి 20 : రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన ఘటన మండలంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని రేపోణి గ్రామానికి చెందిన బేతపల్ల రామయ్య తన ద్విచక్రవాహనంపై గ్రామం లో బయటకు వెళ్తుండగా ట్రాలీ ఆటో ఢీకొట్టింది. దీంతో రామయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు అతడిని చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **KOTHAGUDEM** Branch Rep. by its Branch Manager it is stated that **PEDDI SOMAIAH @ SOMANNA** S/o. Late Sailu, **Aged : 51**Years, Occ : Agriculture, **R/o.** H.No.2-5, Fathepur, Torruru Mandal, Mahabubabad District is creating mortgage against his property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **5** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

Vacant house plot of an extent of 1331 Sq. yards or 1112.8 Sq. Meters in Sy.No. 298/A, Situated at Fathepur, Torruru Mandal, Mahabubabad District, and SRO Limits of Mahabuabad bounded by : **EAST:** Place of Vendor and Proposed Road, **WEST :** Place of Gudelli Jakraiah, **NORTH :** Place of Gudelli Jakraiah and Gudelli Sailu, **SOUTH :** Place of Y Raghunanda Reddy.

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278

Kothagudem Dt :20.03.2025

మందకృష్ణ చిత్ర పటానికి పాలాభిషేకం

కేసముద్రం/గంగారం , మార్చి 20 : ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో మంద కృష్ణ చిత్రపటానికి గురువారం కేసముద్రం అంబేద్కర్ సెంటర్‌లో పాలాభిషేకం చేశారు. అనంతరం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఎంఎస్పీ జాతీయ నాయకుడు గుగ్గిల పీరయ్య, పోలెపాక నాగరాజు, మందుల కృష్ణమూర్తి, సోమారపు మధార్, మాం కాల సారయ్య, మిట్టగడుపుల జలేందర్, జల్లె యాకాంబ్రం, కంటిపూడి అరుణ్‌కుమార్, వల్లందాసు రవి, పోలెపాక శంకర్ పాల్గొన్నారు. అలాగే, గంగారంలో కూడా పాలాభిషేకం చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు దారచిరంజీవి, మింతిని వెంకన్న, లాలయ్య, స్టాలిన్, రామస్వామి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

గేటెడ్ కమ్యూనిటి ఇండిపెండెంట్ హౌసెస్
★ గోపాలపురం (HNK), 0% వడ్డీతో సులభ వాయిదాలతో సొంత ఇంటి కలను సాకారం చేసుకోండి. KUDA Approved గేటెడ్ కమ్యూనిటి ఇండిపెండెంట్ హౌసెస్ (2BHK) సెల్: 6305185315.
NTW-000

CHANGE OF NAME
★ I, **SURESHKUMAR CHANCHAL (New Name)**, W/o. Vardelli Shravan Kumar, R/o. 15-6/1, Opp. Forest Office, Narsampet, Warangal, Rural, Pin-506 132, TS, have Changed My Name from CHANCHAL VARDELLI to SURESHKUMAR CHANCHAL for all purposes.
NT-330915

WANTED
★ **త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు** వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330663-All

CHANGE OF NAME
I **Dhumala Srujana, W/o. Dhumala Ramesh,** H.No.1-36. Mallampally Village and Mandal, Mulugu Dist. My son name and Surname Changed from **DUMALA MEGHANATH** to **DHUMALA MYTHRINATH S/o Dhumala Ramesh** for all purposes.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

- సర్వం సిద్ధం చేసిన అధికారులు
- జిల్లాలో మొత్తం 8,194 మంది విద్యార్థులు
- పరీక్ష సెంటర్ల వద్ద పోలీసుల బందోబస్తు

ఇనుగుర్తి : పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ లెనిన్ టొప్పో

మహబూబాబాద్ రూరల్, మార్చి 20 : జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం నుంచి జరగనున్నాయి. ఈ మేరకు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. జిల్లాలో మొత్తం 8,194 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. అందులో బాలురు 4,189 మంది, బాలికలు 4,005 మంది ఉన్నారు. ఈ మేరకు మొత్తం 46 పరీక్ష సెంటర్లను అధికారులు సిద్ధం చేశారు. ప్రతి సెంటర్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. నిరంతరం విద్యుత్, తాగునీరు, వైద్య సదుపాయాలు ఉండేలా చూస్తున్నారు. పరీక్షలకు జిల్లాలో 296 మంది ఇన్విజిలేటర్లు, ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం, సిట్టింగ్ స్క్వాడ్ స్క్వాట్ టీం, 29 చీఫ్ సూపరింటెండెంట్లు, 28 మంది డిపార్ట్‌మెంట్ అధికారులను సిద్ధం చేశారు. అన్ని కేంద్రాల్లో పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు. 144 సెక్షన్ అమలులో ఉంటుందని సెంటర్ల వద్ద గుంపులుగా ఉండవద్దని పోలీసులు స్థానికులకు అవగాహన కల్పిస్తున్నారు.

పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించాలి

కేసముద్రం/ఇనుగుర్తి/గూడూరు/చిన్న గూడూరు/ మరిపెడ : పరీక్షా కేంద్రాలను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో సూచించారు. కేసముద్రం మండల కేంద్రంలోని పరీక్షా కేంద్రంతో పాటు ఇనుగుర్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ దామోదర్, ఏన్‌పీడీసీఎల్ ఏఈ కుదురుపాక రాజు ఉన్నారు. అలాగే, గూడూరు మండలంలోని పరీక్షా కేంద్రాలను డీఈవో రవీందర్‌రెడ్డి పరిశీలించారు. ఆయన వెంట ఎంఈవో రవికుమార్, ఏఎంవో చంద్రశేకర్ అజాద్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, హెచ్ఎంలు ఉన్నారు. అలాగే, చిన్నగూడూరు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాన్ని ఎంఈవో రవికుమార్ పరిశీలించారు. చీఫ్ సూపరింటెండెంట్ కోట్యా, ఉపాధ్యాయులు సుగుణాకర్, వెంకట్రాంనర్సయ్య, సతీశ్, పీఈటీ జక్కి నాగేశ్వర్ పాల్గొన్నారు. మరిపెడ ప్రభుత్వ పాఠశాలలోని పరీక్ష కేంద్రాన్ని తహసీల్దార్ సైదులు, మున్సిపల్ కమిషనర్ కే నరేశ్‌రెడ్డి పరిశీలించారు.

పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య

సరిత (ఫైల్)

గంగారం మార్చి 20 : పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో సొలం కృష్ణ ఉపాధ్యాయుడిగా(సీఆర్‌టీ) పనిచేస్తున్నాడు. పాఠశాల ప్రాంగణంలోని క్వార్టర్స్‌లో భార్య సరిత, కుమారుడితో కలిసి ఉంటున్నాడు. అయితే, బుధవారం రాత్రి సరిత పురుగుల మందు తాగడంతో వెంటనే స్థానిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లాడు. అక్కడి నుంచి ఏటూరునాగారం దవాఖానకు తరలించి, చికిత్స అందిస్తున్న క్రమంలో ఆమె మృతి చెందింది. గురువారం సాయంత్రం స్వగ్రామం మడగూడెంలో అంతక్రియలు నిర్వహించారు. కాగా, భార్యభర్తల మధ్య గొడవల వల్లే ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది.

ఉరి వేసుకుని మరో వివాహిత..

మహబూబాబాద్ రూరల్ : ఉరి వేసుకుని ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం చోటు చేసుకున్నది. పట్టణంలోని పులి గోపాలరావు నగర్‌లో ఓ అద్దె ఇంట్లో బాదావత్ బాస్కర్, మౌనిక(27) దంపతులు ఉంటున్నారు. భాస్కర్ పట్టణంలో ఓ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. మూడు రోజుల నుంచి కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో మౌని ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ మేకు పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

బావిలో పడి ఒకరి మృతి

కేసముద్రం, మార్చి 20 : మండలంలోని రంగాపురంలో బావిలో పడి ఒకరు మృతి చెందినట్లు ఎస్సై మురళీధర్‌రాజ్ తెలిపారు. గ్రామానికి చెందిన బోలెషావలి(55) ఈ నెల 19 మద్యం మత్తులో చందు అనే రైతు వ్యవసాయ బావిలో జారి పడిపోయాడు. గురువారం మృతదేహం బావిలో తేలడంతో సమీప రైతులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని బయటకు తీసి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించించారు. మృతుడి కుమారుడు సద్దాం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వీధి కుక్కల దాడిలో చిన్నారికి తీవ్ర గాయాలు

పరిస్థితి విషమం.. ఎంజీఎంకు తరలింపు

పెద్దవంగర, మార్చి 20 : వీధి కుక్కల దాడిలో చిన్నారికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన చిలుక మహేశ్ కూతురు చిలుక నందిని ఇంటి ముందు ఆడుకుంటున్న క్రమంలో వీధి కుక్కలు ఒక్కసారిగా దాడి చేశాయి. దీంతో చిన్నారికి తీవ్రగాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం తొర్రూరుకు 108 వాహనంలో తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో వర్ధన్నపేట దవాఖానకు తీసుకెళ్లారు. అక్కడ సైతం పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెప్పడంతో వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు.

చలివేంద్రం ప్రారంభం

ఇనుగుర్తి, మార్చి20 : మండలంలోలో బాటసారుల దాహం తీర్చడానికి అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నాల ప్రశాంత్ ఏర్పాటు చేసి చలివేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో హరిప్రసాద్, కార్యదర్శి లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

బాధితులకు రెడ్యా పరామర్శ

మరిపెడ, మార్చి 20 : మండలంలోని తానంచర్ల గ్రామానికి చెందిన గంగమ్మ గుడి పూజారి యాసారపు లింగయ్య మాతృమూర్తి కమలమ్మ గురువారం మృతిచెందగా బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్‌రావు పరామర్శించారు. మృతదేహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. వారి వెంట మండల కోఆప్షన్ సభ్యుడు అయాబ్ పాషా, మ్రాజీ సర్పంచ్ శ్వేత ముఖేశ్, పేపర్ శ్రీను, లింగస్వామి, వెంకన్న, శ్రీను, రాజు ఉన్నారు.

ఎమ్మెల్యేకు విద్యార్థుల సమస్యలు పట్టవా..?

సమస్యలు విన్నవించినా పట్టించుకోని యశస్వినీరెడ్డి

తొర్రూరు, మార్చి 19 : మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం అమ్మాపురం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం కింద వంట సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించగా, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాగా, వంట సామగ్రి పంపిణీ కార్యక్రమం ముగిసిన అనంతరం, కొందరు విద్యార్థులు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలను వివరించారు. మధ్యాహ్న భోజనం సరిగ్గా వండడం లేదని, తినడానికి అనుకూలంగా ఉండని భోజనం ఇవ్వడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని విద్యార్థులు వాపోయారు. అయితే, విద్యార్థుల ఫిర్యాదును ఎమ్మెల్యే పట్టించుకోలేదు.. కనీసం స్పందించకుండా కారెక్కి వెళ్లిపోయారని అక్కడున్న స్థానికులు తెలిపారు. విద్యా వ్యవస్థను అభివృద్ధి చేస్తామంటూ కాంగ్రెస్ నాయకులు వేదికలపై మాట్లాడుతున్నారు. కానీ, నాణ్యమైన భోజనం అందించలేకపోతున్నారు. ఇది ప్రభుత్వ వైఫల్యమేనన్నారు.

ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి సమస్యలను విన్నవించుకుంటున్న విద్యార్థులు

పెద్దవంగర పాఠశాలలో వంట సామగ్రి అందజేత

పెద్దవంగర : విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా పని చేస్తునట్లు ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి అన్నారు. పెద్దవంగర ప్రభుత్వ పాఠశాలలో వంట సామగ్రి పంపిణీ చేసి, ఆమె మాట్లాడారు. జిల్లాలో 557 ప్రభుత్వ పాఠశాలలకు రూ.75 లక్షల విలువైన వంట సామగ్రిని అందజేస్తున్నట్లు తెలిపారు. అన్ని పాఠశాలలకు త్వరలోనే వంట సామగ్రి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇసుక లభ్యత పరీక్షలు చేస్తున్న మైనింగ్ అధికారులు

ఆకేరు వాగులో ఇసుక లభ్యతపై పరీక్షలు

నర్సింహులపేట, మార్చి 20 : మండలంలోని ఆకేరు వాగు ప్రవాహించే గ్రామాలను గురువారం మైనింగ్, ఇరిగేషన్, రెవెన్యూ, నీటి లభ్యత అధికారులు పరిశీలించారు. వాగులో ఇసుక లభ్యతపై కొలుతలు తీశారు. వాగును పరిశీలించిన వారిలో తహసీల్దార్ నాగరాజు, మైనింగ్, గౌండ్ వాటర్. ఇరిగేషన్ ఏడీలు వెంకటరమణ, సురేశ్, రాజ్‌కుమార్, ఆర్ఐ అఖిల్ ఉన్నారు.

ఇసుక తరలించేందుకేనా?

ఆకేరువాగు నుంచి ఇసుక తరలించేందుకు అధికారులు వాగును పరిశీలిస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఒకవైపు వాగులో నీటి లభ్యత లేక భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో యాసంగి రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన చెందుతున్నారు. ఈ సమయంలో నీళ్లను వదిలేందుకు సహకరించాల్సింది పోయి, అధికారులు ఇసుక రవాణా కోసం వాగులో కొలుతలు తీసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. 2023లో ఇసుక ర్యాంపులు ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రయత్నించగా రైతుల నుంచి వ్యతిరేకత రావడంతో నిలిపివేశారు.

జామాయిల్ చెట్లు దగ్ధం

దంతాలపల్లి, మార్చి 20 : మండల కేంద్రంలోని వ్యవసాయ భూమిలో జామాయిల్ చెట్లకు నిప్పంటుకొని దగ్ధమయ్యాయి. మండల కేంద్రానికి చెందిన యేల్లు పూర్ణచందర్‌రెడ్డికి గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కాల్వ వద్ద మూడెకరాల వ్యవసాయ భూమి ఉండగా దానిలో జమాయిల్ చెట్లు పెంచుతున్నాడు. కాగా, ప్రమాదవశాత్తు గురువారం వాటికి నిప్పంటుకొని మంటలు చెలరేగాయి. గాలికి మంటలు వ్యాప్తం చెంది చెట్లన్నీ కాలిబూడిదయ్యాయి. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించినా సకాలంలో రాకపోవడంతో చెట్లు కాలిపోయాయని బాధితులు తెలిపారు. కాగా, మంటలు పక్కనున్న మక్కజొన్న పంటకు అంటుకోకుండా రైతు కుటుంబం బిందెలతో నీళ్లు చల్లుకుంది.

ఆరుగురిపై అట్రాసిటీ కేసు

కేసముద్రం, మార్చి 20 : కులం పేరుతో దూషించిన ఘటనలో ఆరుగురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై మురళీధర్‌రాజ్ గురువారం తెలిపారు. వెంకటగిరి చెరువు సమీపంలోని రైస్ మిల్లుకు నెక్కొండ మండలం పెద్దకొర్పోల్ గ్రామానికి చెందిన ఏకాంతం, రాజుతో పాటు మరో నలుగురు వచ్చి తనను కులం పేరుతో దూషించాడని కేసముద్రానికి చెందిన బిర్రు సందీప్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సిసింద్రి అనే వ్యక్తి నుంచి రూ.4.99 కోట్లు బ్యాంకు ఖాతాలో జమయ్యాయని, వాటిని ఇవ్వాలని ఆరుగురు మిల్లుకు వెళ్లి కుర్చీలను ధ్వంసం చేసినట్లు తెలిపారు. సందీప్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, విచారణ జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

టీబీ వ్యాధిపై అవగాహన

గంగారం/నర్సింహులపేట, మార్చి 20 : మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో పీఎం టీబీ ముక్తాభియాన్‌లో భాగంగా క్షయ వ్యాధిగ్రస్తులకు టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయకుమార్ పోషకాహార కిట్స్ అందజేశారు. వైద్యులు ప్రత్యూష, సాయినాథ్, గోపిచంద్, సిబ్బంది భాస్కర్, నీలిమ, అశోక్ పాల్గొన్నారు. అలాగే, నర్సింహులపేట జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు టీబీ వ్యాధిపై ఎంఎల్‌హెచ్‌పీ అన్వేశ్ అవగాహన కల్పించారు. ఎంఈవో రామ్మోహన్‌రావు, చలపతి, ప్రసన్నకుమారి, కృష్ణవేణి, ఆశ వర్కర్లు జ్యోతి, వెంకటలక్ష్మి, సరస్వతి, లక్ష్మి, విజయ, ఉపేంద్ర పాల్గొన్నారు.

ఏడుగురికి జైలు శిక్ష, జరిమానా

డోర్నకల్ , మార్చి 20 : వివాహ వేడుకల్లో గొడవ పడి, దాడి చేసిన ఏడుగురికి మహబూబాబాద్ కోర్టులో గురువారం జైలు శిక్ష, జరిమానా విధించారు. సీఐ భూక్యా రాజేశ్ కథనం ప్రకారం.. సిగ్నల్ తండాకు చెందిన జర్పుల బాసు కుమారై వివాహం 2019 ఏప్రిల్ 18న జరిగింది. మరుసటి రోజు సిగ్నల్ తండాలో ఫంక్షన్ అనంతరం ఖమ్మం జిల్లా కమలాపురం బోటి తండాకు చెందిన భూక్యా సుశీల బొలెరో వాహనంలో వెళ్తుండగా సిగ్నల్ తండాకు చెందిన నునావత్ రాజేశ్, బోడ విజయ్ కుమార్, భూక్యా అనిల్, ధారవత్ రమేశ్, ధారావత్ నతణ్, బానోత్ నాగేశ్వరావు, జర్పుల నివాస్ అడ్డు వచ్చి కర్రలు, రాళ్లతో దాడి చేశారు. దీంతో సుశీల తలకు గాయం కాగా, అజ్మీర రోజాకు మెడపై గాయాలయ్యాయి. బాధితులు డోర్నకల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పటి హెడ్ కానిస్టేబుల్ పరిశీలించి, కేసు నమోదు చేశారు. అప్పటి ఎస్సై రవీందర్ చార్జిషీట్ కోర్టులో దాఖలు చేశారు. కేసుకు సంబంధించిన 8 మంది సాక్షులను ప్రవేశ పెట్టారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ టీ జయలత వాదనను వినిపించారు. ఏడీజీఎల్ జేఎఫ్‌సీఎం మెజిస్ట్రేట్ తిరుపతి ఏ2, ఏ8కు వారం రోజులు జైలు లేదా ఒకొక్కరికి రూ.500 చొప్పున జరిమానా, ఏ3, ఏ5, ఏ7, ఏ8కి వారం రోజులు జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధించారు.

మాకుల తండాలో చోరీ

మరిపెడ, మార్చి 20 : పురపాలక సంఘం పరిధి 10 వార్డు మాకుల తండాలో బుధవారం రాత్రి చోరీ జరిగింది. స్థానికులు, బాధితుల కథనం ప్రకారం తండాకు చెందిన భూక్యా మిరాలి పక్షవాతం వచ్చి అనారోగ్యంతో ఇంట్లోనే ఉంటుంది. తల్లికి సాయంగా కూతురు కూడా ఉంటోంది. బుధవారం తల్లి, కూతురు ఇంట్లో వేర్వేరు గదుల్లో నిద్రిస్తున్న సమయంలో దొంగలు పడి రూ.50 వేలు, తులం బంగారం, సుమారు 150 తులాలు వెండి అపహరించారు. ఉదయం చూసే సరికి దొంగతనం జరిగిందని తెలుసుకొని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు విచారణ జరుపుతున్నట్లు ఎస్సై సతీశ్ తెలిపారు.

ఒంటరి మహిళ ఇంట్లో దోపిడీ

తొర్రూరు మార్చి 20 : ఒంటరి మహిళ ఇంటో దోపిడీ జరిగిన ఘటన గురువారం తొర్రూరు మండలం ఫత్తేపురంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఫతేపురం గ్రామానికి చెందిన గూడెల్లి పూలమ్మ ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి ఆమెను బెదిరించారు. అనంతరం ఇంట్లో ఉన్న తులంనర బంగారం, 20 తులాల వెండిని దోచుకున్నారు. పూలమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. వెంటనే క్లూస్ టీం ద్వారా వివరాలు సేకరించి, దర్యాప్తు కొనసాగుతున్నట్లు ఎస్సై ఉపేందర్ తెలిపారు.

ఉప్పలమ్మ గుడి ధ్వంసం

దంతాలపల్లి, మార్చి 20 : వ్యవసాయ భూమిలోని ఉప్పలమ్మ గుడిని ధ్వంసం చేసిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. బాధితుడి కథనం ప్రకారం.. మండల కేంద్రానికి ఎల్లు రఘువయ్యకు బొడ్లాడ సేజీ వద్ద 432/1 సర్వే నంబర్‌లో ఉన్న వ్యవసాయ భూమి కోర్టులో వివాదంలో ఉండగా 2019లో అతడికి అనుకూలంగా తీర్పు వచ్చింది. దీంతో తన భూమిలో ఉప్పలమ్మ తల్లిని ఏర్పాటు చేసుకొని పూజలు చేస్తున్నారు. ఈ వారం పండుగ చేయాల్సి ఉండగా గుర్తుతెలియని వ్యక్తులు గుడిని ధ్వంసం చేశారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సై రాజు ఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆరోగ్య సేవలు వినియోగించుకోవాలి

గార్ల, మార్చి 20 . ప్రభుత్వ ఆరోగ్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ మురళీధర్ సూచించారు. గురువారం గార్లలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, డాక్టర్ నవీన్ కుమార్, డాక్టర్ శివ, డాక్టర్ వరుణ్ కుమార్ పాల్గొన్నారు.

మరిపెడలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

పీహెచ్‌సీని పరిశీలిస్తున్న కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మరిపెడ, మార్చి 21: మరిపెడ మండలంలోని కేజీబీవీ వసతి గృహం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతి గృహంలో, పాఠశాలలో తగిన సౌకర్యాలు కల్పించాలని సిబ్బందికి సూచించారు. అలాగే, రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. అనంతరం వసతి గృహంలోని కిచెన్ షెడ్డు, తరగతి గదులను పరిసరాలను పరిశీలించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్, సబ్ సె